ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.23.01.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 18 వ రోజ్గార్ మేళాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివిధ ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో కొత్తగా నియమితులైన యువజనులకు రేపు ఉదయం నియామక పత్రాలు అందచేస్తారు.

2. తమిళనాడులో అధికార బదిలీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ చెప్పారు.

3. భారత ఇంధన వారోత్సవాల నాలుగో సంచిక ఈ నెల 27 వ తేదీ నుంచి ఢిల్లీలో జరుగుతుంది.

4. భారత న్యూజీ లాండ్ జట్ల మధ్య రెండో టీ 20 క్రికెట్ మ్యాచ్ రాయిపూర్ లో జరుగుతోంది.

**PM- ROZGAR MELA**:

వివిధ ప్రభుత్వ శాఖలు సంస్థల్లో కొత్తగా నియమితులైన యువతకు 61 వేలకుపైగా నియామక పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. 18వ రోజ్గార్ మేళా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో నిర్వహిస్తారు. కొత్తగా నియమితులైన అభ్యర్థులు హోంశాఖ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, ఆర్థిక సేవల విభాగం, ఉన్నత విద్య విభాగం తదితర మంత్రిత్వ శాఖలు విభాగాల్లో చేరనున్నారు. రోజ్గార్ మేళా ఉపాధి సృష్టిని లక్ష్యంగా పెట్టుకున్న కీలక ప్రభుత్వ కార్యక్రమం. ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన రోజ్గార్ మేళాల ద్వారా 11 లక్షలకుపైగా నియామక పత్రాలు జారీ చేయబడ్డాయి.

NSD

**REV.PM-TAMILNADU**

తమిళనాడు ప్రజలు అధికారంలో మార్పుకు సిద్ధంగా ఉందని సీనియర్ బీజేపీ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వ్యాఖ్యానించారు. డీఎంకే పాలన అభివృద్ధిని అందించడంలో విఫలమైందని, అవినీతి, నేరాలు వంశపారంపర్య రాజకీయాలతో నిండిపోయిందని ఆయన ఆరోపించారు. మదురాంతకం లో జరిగిన

బహిరంగ సభలో మాట్లాడిన ప్రధానమంత్రి , డీఎంకే ప్రభుత్వాన్ని "సీఎంసీ – కరప్షన్, మాఫియా అండ్ క్రైమ్"గా అభివర్ణించారు. యువత, రైతులు, మహిళల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, తమిళ సాంస్కృతిక విలువలకు గౌరవం ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్ మాఫియాలు చురుగ్గా ఉన్నాయని, మహిళల భద్రత క్షీణించిందని ఆరోపించారు. గత 11 సంవత్సరాల్లో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తమిళనాడుకు అభివృద్ధి కోసం 11 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందని, ఇందులో రైల్వే ప్రాజెక్టులు ఏడు రెట్లు పెరగడం, 50 వేల కిసాన్ క్రెడిట్ కార్డులు, ఆరు కోట్ల ముద్ర రుణాలు, ప్రత్యక్ష లబ్ధి బదిలీలు ఉన్నాయని తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం మూడు లక్షల కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమని, కేంద్రం–రాష్ట్రం మధ్య మెరుగైన సమన్వయం ఉంటే సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతాయని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ప్రతిపక్ష నేత ఎడప్పాడి కె. పళనిస్వామి, మాజీ కేంద్ర మంత్రి అన్బుమణి రామదాస్ కూడా ప్రసంగించారు.

NSD

**JHARKHAND MAOIST ENCOUNTER UPDATE:**

జార్ఖండ్‌లోని సరాండా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు నక్సలైట్ తిరుగుబాటుదారుల మధ్య ఎన్‌కౌంటర్ రెండో రోజు కూడా కొనసాగింది. కిరిబురు పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్డీ హింజోడిరి గ్రామాల మధ్య ప్రాంతంలో ఈ రోజు ఉదయం జరిగిన కాల్పుల్లో ఒక మహిళా నక్సలైట్ మరణించారు. గత రెండు రోజులలో మృతిచెందిన నక్సలైట్ల సంఖ్య 16కి చేరింది. చైబాసా పోలీస్ సూపరింటెండెంట్ అమిత్ రేణు మాట్లాడుతూ ఆ ప్రాంతంలో భద్రత కట్టుదిట్టం చేశామని, నక్సల్స్ వ్యతిరేక చర్యలను మరింత వేగవంతం చేశామని, మొత్తం ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

NSD

**REV. CHATTISGARH MAOISTS SURRENDER**:

ఛత్తీస్‌గఢ్‌లోని ధమ్తరి జిల్లాలో ఈ రోజు తొమ్మిది మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఏడుగురు మహిళా కేడర్లు ఉన్నారు. వీరిపై మొత్తం 47 లక్షల రూపాయల బహుమతి ప్రకటించబడింది. రాయ్‌పూర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అమ్రేష్ మిశ్రా ధమ్తరి జిల్లా ఎస్పీ సూరజ్ సింగ్ పరిహార్ సమక్షంలో వీరు లొంగిపోయారు. లొంగుబాటు సమయంలో రెండు ఇన్సాస్ రైఫిళ్లు, రెండు ఎస్ఎల్ఆర్‌లు, ఒక కార్బైన్, ఒక తుపాకీ సహా ఇతర ఆయుధాలను అప్పగించారు. వీరు సీతానది ప్రాంతంతో పాటు నాగ్రి, మైన్‌పూర్,

గోబ్రా ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్నారని, అనేక ఘటనల్లో పాలుపంచుకున్నారని పోలీసులు తెలిపారు.

NSD

**INDIA ENERGY WEEK** (EARLY):

జనవరి 27 నుంచి 30 వరకు గోవాలో నాలుగో ఇండియా ఎనర్జీ వీక్ జరుగుతుంది. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన కర్టెన్‌రైజర్ ప్రెస్ సమావేశంలో కేంద్ర పెట్రోలియం సహజ వాయు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ మాట్లాడుతూ, సంవత్సరంలో జరిగే తొలి ప్రధాన అంతర్జాతీయ ఇంధన కార్యక్రమానికి 75 వేలకుపైగా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. నాలుగు రోజుల ఈ కార్యక్రమంలో 600కుపైగా ప్రదర్శకులు పాల్గొంటారని, అందులో 180 మంది అంతర్జాతీయ ప్రదర్శకులు ఉంటారని చెప్పారు. కెనడా, యూఏఈ, సూడాన్, జింబాబ్వే, ట్రినిడాడ్ అండ్ టొబాగో, ఒమన్, బ్రూనై సహా 17 దేశాల నుంచి మంత్రులు లేదా ఉపమంత్రులు పాల్గొంటారని వెల్లడించారు. సురక్షిత, స్థిరమైన అందుబాటులో ఉండే ఇంధన భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వ నాయకులు, పరిశ్రమాధిపతులు, ఆవిష్కర్తలు ఈ కార్యక్రమంలో ఒకచోట కలవనున్నారు.

NSD

PRAGATI:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రియాశీల పాలన సమయానుకూల అమలుకు సంబంధించిన ఫ్లాగ్ షిప్ వేదిక 50 వ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. ప్రధాన మంత్రి 2015 లో ప్రారంభించిన ఈ పథకం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ఈ ప్రత్యేక శ్రేణిలో భాగంగా ఈరోజు జైపూర్-సికార్-చురు గేజ్ కన్వర్షన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన కథనాన్ని అందిస్తున్నాం. రాజస్థాన్ లోని ఒక ముఖ్యమైన జైపూర్-సికార్-చురు గేజ్ మార్పిడి ప్రాజెక్ట్ ను రైల్వే మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో నార్త్ వెస్ట్రన్ రైల్వే పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 320 కిలోమీటర్ల పొడవు ఉన్న మీటర్-గేజ్ అలైన్‌మెంట్‌ను బ్రాడ్ గేజ్‌గా మార్చారు. ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చు 1222 కోట్ల రూపాయలు. ఈ కారిడార్‌ను జాతీయ బ్రాడ్-గేజ్ నెట్‌వర్క్‌లో అనుసంధానించారు. ఈ ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016 సెప్టెంబర్ లో ప్రగతి కింద సమీక్షించారు. ప్రగతి నేతృత్వంలోని జోక్యం, వివిధ మంత్రిత్వ శాఖల నిరంతర సమన్వయంతో పనులు చురుగ్గా కొనసాగాయి. ఈ చొరవ 2019 ఏప్రిల్లో జైపూర్-సికార్-చురు బ్రాడ్-గేజ్ విభాగం ప్రారంభించబడటానికి ప్రత్యక్షంగా దోహదపడింది.

NSD

**PENSION ADALAT- GRIEVANCES:**

పెన్షన్ అదాలత్ – ఫిర్యాదులు: ఇటీవల నిర్వహించిన పెన్షన్ అదాలత్‌లో సూపర్ సీనియర్ పౌరులు కుటుంబ పెన్షనర్లకు సంబంధించిన 815 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి. రక్షణ, హోంశాఖ, ఆర్థిక శాఖ, తపాలా, గృహ పట్టణ వ్యవహారాలు, పౌర విమానయానం సహా 30 మంత్రిత్వ శాఖలు విభాగాల నుంచి వెయ్యికిపైగా ఫిర్యాదులు పరిష్కారానికి తీసుకున్నట్లు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు పెన్షన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. మిగిలిన కేసులపై సమీక్షించేందుకు ఈ నెల 16న ఫాలోఅప్ సమావేశం నిర్వహించినట్లు వెల్లడించింది.

NSD

**CRICKET:**

భారత న్యూజీ లాండ్ జట్ల మధ్య రెండో టీ 20 క్రికెట్ మ్యాచ్ రాయిపూర్ లో జరుగుతోంది. భారత్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. అంతకు ముందు నాగ్ పూర్ లో జరిగిన మొదటి మ్యాచ్ లో భారత్ విజయం సాధించింది.

NSD

**MEDARAM:**

గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖలు 3 కోట్ల 70 లక్షల రూపాయలు విడుదల చేశాయి. కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం 'గిరిజన సర్క్యూట్ పేరిట' గతంలో 80 కోట్ల రూపాయలతో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించింది.

DESK

KISHAN REDDY:

అఖండ భారతం కోసం యావద్భారతాన్ని ఏకం చేసిన గొప్ప వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని.. అందుకే.. కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని.. జాతీయ దేశభక్తుల దినోత్సవంగా గుర్తించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ద నేషనలిస్టిక్ థింకర్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో పాల్గొని కేంద్రమంత్రి మాట్లాడుతూ.. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. అఖండ భారతావనిని నిర్మించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయన్నారు.

DESK

**GAURAV**

**EP-I**

**23-01-26**

**REV.PM-TAMILNADU**

**Senior BJP leader and Prime Minister Narendra Modi today asserted that Tamil Nadu was ready for a change of government. He said that the DMK regime had failed to deliver development and was marked by corruption, crime and dynastic politics. Addressing a public meeting at Maduranthakam, Mr. Modi said the DMK**

**government could be described as "CMC - Corruption, Mafia and Crime," and claimed it had ignored the welfare of youth, farmers and women, besides failing to respect Tamil cultural values. He alleged that drug mafias were active in the state and that women's safety had deteriorated. Mr. Modi said, the NDA government had allocated 11 lakh crore rupees to Tamil Nadu over the past 11 years for development, including a sevenfold rise in rail projects, 50,000 Kisan Credit Cards, six crore Mudra loans and direct benefit transfers, and earmarked three lakh crore rupees for MSMEs. Promising rapid development under a double-engine government, the Prime Minister said better coordination between the Centre and the state would ensure effective implementation of welfare schemes. The meeting was**

**also addressed by AIADMK general secretary and Leader of the Opposition Edappadi K. Palaniswami and fFormer Union Minister Anbumani Ramadoss.**

**JPG/CB/JOY/CHENNAI/MAIL/1801 HRS**

**GAURAV**
**EP-I**
**23.01.2026**

**INDIA ENERGY WEEK (EARLY)**

India will host the fourth edition of India Energy Week from 27th to 30th January in Goa. Addressing a curtain-raiser press conference in New Delhi today, Union Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri said that over 75 thousand participants are expected to attend the first major international energy event of the year. He informed that more than 6 hundred exhibitors, including 180 international exhibitors, will take part in

the four-day event. The Minister informed that ministers or deputy ministers from 17 countries, including Canada, the UAE, Sudan, Zimbabwe, Trinidad and Tobago, Oman and Brunei, will participate in the event. The event will also bring together government leaders, industry executives and innovators to advance a secure, sustainable and affordable energy future.

**ANKIT/ 1806 HRS**

**GAURAV**
**EP-I**
**23.01.2026**

**PM- ROZGAR MELA**

Prime Minister Narendra Modi will distribute more than 61

thousand appointment letters to the newly appointed youth in various government departments and organizations at the 18th Rozgar Mela tomorrow via video conferencing. He will also address the gathering on the occasion.The 18th Rozgar Mela will be organized at 45 locations across the country. The newly recruited candidates will be joining various ministries and departments including the ministry of home affairs, health and family welfare, department of financial services, department of higher education, among others. Rozgar Mela is a key government initiative which aims at employment generation. Since its inception, more than 11 lakh recruitment letters have been issued through Rozgar Melas organised across the country.

**<><>PRIYA/ARZOO/1811 HRS**

**GAURAV:NT**

**EP-I**

**23.01.2026**

**JHARKHAND MAOIST ENCOUNTER UPDATE**

The encounter between security forces and Naxalite insurgents in Jharkhand's Saranda forest continued for the second consecutive day today. One woman Naxalite was killed in the exchange of fire that took place on in the morning between Kumdi and Hinjodiri villages under the Kiriburu police station limits. With this, the total number of Naxalites killed in the last two days has risen to 16. Chaibasa Superintendent of Police Amit Renu confirmed the encounter and said that security has been intensified in the area, the anti-Naxal operation has been stepped up, and a search operation is underway across the entire region.

**MAHVISH/RANCHI/MAIL/1736 HRS**

**GAURAV**

**EP-I**

**23.01.2026**

**PRAGATI SPECIAL STORY**

Prime Minister's flagship platform for Pro-Active Governance and Timely Implementation, PRAGATI, has marked a significant milestone with the successful conduct of its 50th meeting. Since its launch by Prime Minister Narendra Modi in 2015, PRAGATI has transformed governance by enabling real-time monitoring and resolution of key infrastructure projects and public grievances through direct Prime Ministerial review. The platform exemplifies cooperative federalism, bringing together the Centre, States, and Union Ministries on a single digital interface. Over a decade, PRAGATI has helped accelerate decision-making, resolution of issues causing delay in key infrastructure projects, and instilled a strong culture of accountability. Today, in this special series, we take a look at the Mau - Ghazipur - Tarighat New Broad Gauge Railway Line in Uttar Pradesh. **A report:**

**(VC)**

***The Mau - Ghazipur - Tarighat New Broad Gauge Railway Line, spanning 51 km across Uttar Pradesh, represents a transformative rail infrastructure initiative. It was sanctioned at a cost of one thousand 765 crore rupees. The objective was to enhance rail connectivity in eastern Uttar Pradesh, integrating***

***remote and agrarian districts with the national railway network, and improving multimodal transport across the Ganga corridor. The project encountered significant execution challenges. It spanned land acquisition bottlenecks, funding and cost-sharing disputes, technical approvals, and material supply constraints, which collectively threatened timelines and continuity of works. The project was comprehensively reviewed by the Prime Minister in the PRAGATI platform on 26th September 2018. Recognising the project's strategic importance for eastern Uttar Pradesh and its inter-modal significance, clear, time-bound, and outcome-oriented directions were issued to address systemic bottlenecks. The Government of Uttar Pradesh was directed to expeditiously complete land acquisition and hand over all remaining parcels, leading district administrations in Mau and Ghazipur to fast-track notifications, joint surveys, compensation disbursement, and physical possession. To resolve funding constraints for the Rail-cum-Road Bridge, the Ministries of Railways and Road Tranasport and Highways were instructed to immediately reconcile cost-sharing and outstanding dues. These***

***directives dismantled inter-agency silos, ensured fund flow, finalized technical designs, stabilized material supply chains through state facilitation, and restored construction pace across all fronts. The project achieved 100 per cent physical completion and commissioning on 6th March 2024. The commissioning of the Mau - Ghazipur - Tarighat Broad Gauge line has delivered far-reaching socio-economic benefits to eastern Uttar Pradesh, fundamentally reshaping regional connectivity and economic integration. ANUPAM MISHRA, AKASHVANI NEWS, DELHI.***

**<><>ANUPAM/1757 HRS**